2020 కృతజ్ఞతార్పణ దినపు సమావేశము కొరకైన ముఖ్య ప్రకటనలు

ఒక్క నూతన పురుషుని కొరకు స్వయానా తనతో మన సంస్కృతిని స్థానభర్తీచేసే క్రీస్తు,
అనగా సర్వము–ఇమిడియున్న, విస్తృతియైన క్రీస్తు, అన్నిటిలో ప్రథమ స్థానము గలవాడును,
దేవుని ప్రణాళికకు కేంద్రీయకతయు మరియు సార్వత్రికతయు అయ్యున్నాడు.

సర్వము–ఇమిడియున్న, విస్తృతియైన క్రీస్తును గూర్చిన దర్శనము మనకునప్పుడు,
మన జీవము మరియు మన వ్యక్తిత్వమంతటి యొక్క ఘటకాంశముగా ఆయనను అనుభవించినప్పుడు,
మన సంస్కృతికి బదులుగా ఆయనను జీవించినప్పుడు,
ఒక్క నూతన పురుషుడు ఆచరణాత్మకమైన విధానములో మన మధ్యన కనబడును,
మరియు మనము నూతన పురుషుని జీవితమును గ్రహిస్తాము.

మన సంస్కృతిని స్థానభర్తీచేయుటకు  మరియు నూతన యెరూషలేమంత నూతనముగా ఆగుట చేతనే
వాస్తవికతయందు ఒక్క నూతన పురుషునిగా అగుటకు పునరుత్థాన జీవము యొక్క తాజా సరఫరాతో
దినదినము  మనము నూతనపరచబడవలెను.

యేసునందు వాస్తవికతగానున్న క్రీస్తును యెరుగుట చేతనే మన సంస్కృతికి బదులుగా
ఒక నూతన పురుషుని జీవితము మనము జీవించవలెను; భూమి మీద యేసు ప్రభువు జీవించిన విధానమే
నేడు ఒక్క నూతన పురుషుడు జీవించవలసిన విధానము.

© 2020 Living Stream Ministry

ఒకటవ సందేశము

## *సర్వము—ఇమిడియున్న, విస్తృతమైన క్రీస్తు చేత మన సంస్కృతి స్థానభర్తీ చేయబడుట కొరకైన తక్షణ అవసరత*

లేఖన పాఠ్యాంశము: కొలొ. 1:12–13, 15–18; 2:8, 14–15; 3:4, 10–11

**I. కొలస్సీలో ఉన్న సంఘము సంస్కృతి చేత అంతటా వ్యాపించబడి యున్నందున అంతేగాక దానిలోని పరిశుద్ధులు దారితప్పియున్న కారణమున కొలస్సీ పత్రిక వ్రాయబడియున్నది —— 2:8, 16–17; 3:10–11:**

A. కొలస్సీలో సంస్కృతి అనేది సంఘమును వరదలా ముంచెత్తివేసింది, క్రీస్తు స్థానాన్ని ఆక్రమించేసింది, కొల్లసొమ్ము గా పరిశుద్ధులను కొనిపోయింది —— 2:8

B. క్రీస్తు స్థానాన్ని భర్తీచేసేందుకు దేవుని శత్రువు సంస్కృతిని ఉపయోగించుకుంటాడు; క్రీస్తు స్థానాన్ని ఆక్రమించడానికిగాను సంస్కృతి యొక్క మంచి పార్శ్వములనే వాడు ఉపయోగిస్తాడు —— ఫిలి. 3:4–8.

C. కొలస్సీయులకు వ్రాయబడిన పుస్తకము ప్రకారము, సంస్కృతి చేత క్రీస్తు స్థానభర్తీ చేబడ్డాడు: క్రీస్తు స్థానాన్ని అంతిమమంగా ఆక్రమించేది మన సంస్కృతియేనని కొలస్సీ పత్రిక మనకు తెలియజేయుచున్నది.

D. కొలస్సీయులలో అంధకారసంబంధమైన అధికారము అనేది మరిముఖ్యముగా మన సంస్కృతి యొక్కయు మన స్వాభావిక వ్యక్తిత్వము యొక్కయు ఉత్తమ పార్శ్వములను సూచించుచున్నది —— 1:12–13:

1. సంస్కృతికి సంబంధించిన అత్యున్నత పార్శ్వములు సంఘమును ఆక్రమించుకొనునట్లు అనుమతించుట ద్వారా కొలస్సీయలో ఉన్న పరిశుద్ధులు అంధకార సంబంధమైన అధికారము క్రిందకు వెళ్ళిపోయారు —— 2:8.
2. సంస్కృతి యొక్క అత్యున్నత ఉత్పాదనలు అంధకార సంబంధమైన పార్శ్వములు గాక ఇంకేమి కాదు వీటి ద్వారానే సాతాను ప్రజలను నియంత్రిస్తుంటాడు —— 1:13.
3. క్రీస్తుకు ప్రత్యామ్నాయముగా ఉన్న ఏదైనను మనలను నియంత్రించు అంధకారసంబంధమైన అధికారముగా మారిపోవును —— 13వ

**II. మానవుని పతనానంతరము మానవీయ సంస్కృతి లేచియున్నది —— ఆది. 4:16–22:**

A. దేవుని సన్నిధిని విడిచిపోయిన తరువాత, కయీను తన సంరక్షణ మరియు స్వీయ – ఉనికి కొరకు ఒక పట్టణమును కట్టియున్నాడు —— 16–17వ:

1. ఈ పట్టణములోపల దేవుడులేని అనగా దేవరహిత సంస్కృతిని అతడు ఉత్పత్తి చేసియున్నాడు.
2. ఏదెను తోటలో మానవునికి దేవుడు సమస్తమై —— అతని సంరక్షణ, కాపుదల, సరఫరా, వినోదమై ఉండేవాడు; మానవుడు దేవునిని కోల్పోయినపుడు, అతడు సమస్తమును కోల్పోయాడు.
3. దేవునిని కోల్పోయిన మానవుడు మానవీయ సంస్కృతిని ఆవిష్కరించునట్లు బలవంతం చేయబడ్డాడు, ఉనికి కొరకైన పట్టణములు, జీవనోపాధికొరకైన పశువుల – పెంపకము, ఆస్వాధన కొరకు సంగీతము మరియు భద్రత కొరకు ఆయుధములు అనునవి ఆ సంస్కృతి యొక్క ప్రధాన మూలకములు —— 20–22వ.

B. దేవుని మార్గములో వెళ్ళడానికి నిరాకరించిన మానవుని చేత దేవుడు లేని సంస్కృతి ఆవిష్కరించబడిందనేది సుస్పష్టము, తత్ఫలితంగానే మానవుడు దేవునిని కోల్పోవడం జరిగింది; వాస్తవానికి, దేవుని నుండి తొలగిపోయిన మానవుని లోపల దేవుని శత్రువగు సాతాను యొక్క దుష్టప్రేరణ మరియు ప్రోద్బలమే సంస్కృతి వెనుక ఉన్న అంతర్గత కారకము —— 7, 16–17; మత్త. 12:26:

1. మానవుడు దేవుని నుండి వేరైపోయి సాతానుతో ఒక్కటైపోయేటట్లు చేసిన అటువంటి సంస్కృతి తరములన్నిటిలోని మానవ సంస్కృతులన్నిటికి ప్రాతినిధ్యంవహించు ఒక నమూనా ఐపోయిందని దేవుడులేని ఈ సంస్కృతులు సాతానును వెంబడించి సాతానుతో ఒక్కటైపోయాయని సూచించుచున్నది —— లూకా 4:6, ఫుట్ నోట్ 1.
2. దేవుడు లేని సంస్కృతి ఆదికాండము 4లో ఒక బీజాన్ని ప్రారంభించింది, అది ప్రకటన 18లోనున్న మహా బబులోను లో పరిణతి చెందేంత వరకు మానవ చరిత్ర అంతటిలో వృద్ధి చెందుతుంది.
3. నోవహు కాలములో ఉన్న దేవుడులేని సంస్కృతి ప్రభువు రాకడ సమయములో తారా స్థాయికి వృద్ధి చెందుతుందని మత్తయి 24:37–39 లోని ప్రభువు మాటలు తెలుపుచున్నవి.

**III. క్రీస్తు మరియు సంఘము పట్ల దేవుడు కలిగియున్న ఉద్దేశముకు సంస్కృతి ఒక ఆటంకమైయున్నది —— ఎఫె. 3:10–11; 5:32:**

A. క్రీస్తు మరియు సంఘము యొక్క మార్గములో చాలా మోసకరమైనది మూలకము నిలచియుంటుంది; సంస్కృతే ఆ మోసకరమైన వ్యతిరేఖించు మూలకము —— కొల. 3:10–11; ఎఫె. 2:14–15; కొల. 2:14–15.

B. క్రీస్తును అనుభవించడానికి సంస్కృతి అనేది గొప్ప ఆటంకముగా ఉన్నది; తెలిసి తెలియక క్రీస్తును అనుభవించకుండా క్రీస్తును ఆస్వాదించకుండా మనము సంస్కృతి చేత ఆటంకపరచ బడుచున్నాము —— ఫిలి. 3:7–8.

C. క్రీస్తులోనికి మనము అన్ని విషయములలో ఎదుగుట మరియు సంపూర్ణంగా – ఎదిగిన మానవులగుట అనునవి మోసకరమైన, నక్కియున్న మన సంస్కృతి చేత ఆటంకపరచబడును —— కొల. 2:19; ఎఫె. 4:13, 15–16.

**IV. మానవ సంస్కృతి దేవుని రాజ్యముకు వ్యతిరేఖంగా నిలబడుతుంది —— మత్త. 10:16–25, 34–39; 12:29, 46–50:**

A. దేవుని రాజ్యమును సంస్కృతి అడ్డగించినంతగా పాపపు విషయాలు అడ్డగించవు.

B. మానవ సంస్కృతి అనేది సాతాను రాజ్యము యొక్క ప్రధాన భాగముగాను దాని గొప్ప విభాగముగాను ఐపోయింది —26వ.

C. సంస్కృతి సాతాను యొక్క దుర్గముగా మారిపోయెను; ఒక మోసకరమైన విధానములో సంస్కృతిపై పట్టును వాడు కలిగియుంటాడు గనుక దానిని వాడు దేవుని రాజ్యమును వ్యతిరేఖించుటకు ఉపయోగిస్తుంటాడు — అపొకా 26:18; కొల. 1:12-13.

**V. సర్వము – ఇమిడియున్న, విస్తృతమైన వానిగా ఉన్న క్రీస్తు సంస్కృతికి విరుద్ధంగా ఉన్నాడు గనుక మన సంస్కృతిని ఆయన తనతోనే స్థానభర్తీ చేయవలసియున్నది — 18; 3:4, 10-11:**

A. సంస్కృతితో వ్యవహరించుటయే కొలస్సీ పత్రికలో బయలుపరచబడిన క్రీస్తును గూర్చిన విస్తృత ప్రత్యక్షత యొక్క ఉద్దేశము — 2:8; 3:10-11

B. ఈ క్రీస్తు మన సంస్కృతిని స్థానభర్తీ చేయవలసియున్నదనే వాస్తవముతో మనలను ముద్రించుటకే సర్వము – ఇమిడియున్న , విస్తృతమైన క్రీస్తును గూర్చిన దర్శనమును పౌలు ఈ పత్రికలో మనకు అందించుచున్నాడు — 1:27.

**VI. మన సంస్కృతిని స్థానభర్తీ చేసే క్రీస్తు ఎటువంటి వాడంటే సర్వము – ఇమిడియున్న వాడు, విస్తృతమైన వాడు, సర్వశ్రేష్టమైనవాడు (అన్నిటిలోను ప్రాముఖ్యత గలవాడు), దేవుని ప్రణాళికకు కేంద్రకత మరియు సార్వత్రికతగా ఉన్నవాడు — 15-18; 2:16-17; 3:4, 10-11:**

A. మన సంస్కృతిని స్థానభర్తీ చేయగల క్రీస్తు, మనకు సమస్తముగా మారియున్న క్రీస్తు సర్వము – ఇమిడియున్న, విస్తృతమైన క్రీస్తైయున్నాడు – 1:15,18

B. మన సంస్కృతితో వ్యవహరించువాడును మరియు తనతోనే మన సంస్కృతిని స్థానభర్తీ చేయువాడును అగు సర్వము – ఇమిడియున్న, విస్తృతమైన క్రీస్తును బయలుపరచు నిమిత్తమే కొలస్సీ పత్రిక వ్రాయబడింది –3:4, 10-11.

C. ఆయన రక్షణలో దేవుడు మనలను పాపము, తీర్పు, అగ్ని గుండము, లోకము మరియు స్వయము నుండి మాత్రమే రక్షించడు; కాని మన సంస్కృతితో సహా క్రీస్తు స్థానాన్ని ఆక్రమించే ప్రతిదాని నుండి కూడా ఆయన మనలను రక్షిస్తాడు – హెబ్రీ. 7:25

D. సర్వము – ఇమిడియున్న, విస్తృతమైన క్రీస్తు మనలో ఉన్నాడు మరియు మన వ్యక్తిత్వమంతటిని నింపునట్లును తనతోనే మన సంస్కృతిని రిప్లేస్ (స్థానభర్తీ) చేయునట్లును ఆయనను మనము అనుమతించాలి —ఎఫె. 3:17; కొల. 1:27; 3:11.

© 2020 Living Stream Ministry